Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 12 ] AMARAVATI, THURSDAY, 15th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 15th September, 2022.

## L. A. Bill No. 12 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PANCHAYAT RAJ ACT, 1994.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy-third Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Panchayat Raj (Amendment) Act, 2022. Short title and commencement.

(2) It shall be deemed to have come into force with effect from 04-04- 2022.

**2.** In the Andhra Pradesh Panchayat Raj Act, 1994, after section 274, the following new section shall be inserted, namely,- Insertion of new section 274-A.

"274-A (1) Notwithstanding anything to the contrary contained in provisions of this Act, any formation of new Districts, Revenue Divisions, Mandals and Villages will not have any effect on the tenure, jurisdiction and composition of existing Panchayat Raj Institutions constituted prior to the formation of such District, revenue Division, Mandal and Village. Act No. 13 of 1994.

(2) Notwithstanding anything to the contrary contained in the provisions of the Act, the constitution of the Panchayat Raj Institutions consequent to reorganisation of the Gram Panchayats, Mandal Praja Parishads, Zilla Praja

Parishads, shall be done after the expiry of the term of the existing Panchayat Raj Institutions".

Repeal and savings. Ordinance No. 4 of 2022.

3. (1) The Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2022 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

**BUDI MUTYALA NAIDU,**
DEPUTY CHIEF MINISTER for PR&RD.

## STATEMENT OF OBJECTS AND REASONS

The State of Andhra Pradesh is carved out into 13 districts after bifurcation in the year of 2014. The present Government has taken lot of administrative measures to improve the delivery systems in the State such that the fruits of the welfare schemes that are implemented to be in the reach of the entitled Citizen with little difficulty;

One of the such path breaking reform is the establishment of Village and Ward Secretariat system in the State for every 2000 households in rural areas and for every 4000 households in urban areas. Along with Government has created Volunteer cluster for every 50 households in rural areas and for every 75-100 households in Urban areas;

The administrative reform of the village and Ward Secretariats and Village and Ward Volunteer network has created huge positive impact in the delivery systems in the State as it could reach the entitled citizen with lot of ease and transparency is absolutely ensured. All the Welfare programmes that are in implementation has got positive face lift with rooting out corruption and entitled citizen getting his due without any unnecessary hassles;

As a part of continuation of the administrative reforms, The State Government has notified its intent of reorganization of Districts/Revenue Divisions and it is expected that this reform is going to help the Citizen in the State to access the fruits of administration in more effective manner;

There are Panchayat Raj Institutions in the State constituted in the year 2021 having their term of office for a period of five years from the date of their constitution;

Constitution of Panchayat Raj Institutions has taken place based on the different categories of population composition and consequent reservations in respective Panchayat Raj Units and hence it may not be possible to immediately reconstitute the Panchayat Raj Institutions basing on the reorganisation of the Districts / Revenue Divisions;

As a result of the reorganization of the districts / Revenue Divisions in the State, there is a need for notifying the jurisdiction of the Panchayat Raj Institutions in the reconstituted districts / Revenue Divisions. Accordingly, after having due deliberations made with all the relevant stakeholders, it is prudently

thought of not disturbing the existing arrangement till the completion of the terms of office of the incumbent Panchayat Raj Institutions;

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Panchayat Raj Act, 1994 (Act No. 13 of 1994) suitably;

As the Legislature of the State was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Panchayat Raj (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No. 4 of 2022) was promulgated by the Governor on the 28th April, 2022. Which was published in Andhra Pradesh Gazette dated 28th April,2022.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decisions.

**BUDI MUTYALA NAIDU,**
DEPUTY CHIEF MINISTER for PR&RD.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BUDI MUTYALA NAIDU,**
DEPUTY CHIEF MINISTER for PR&RD.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబర్ నెల, 15వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 12వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 04-04-2022వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994లోని 274వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- 274-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట. 1994లోని 13వ చట్టము.

"274-ఏ (1) ఈ చట్టపు నిబంధనలలో ఉన్న దానికి విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికీ, కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు మరియు గ్రామాల ఏర్పాటు ఏదేని అట్టి జిల్లా, రెవెన్యూ డివిజను, మండలం మరియు గ్రామాల ఏర్పాటుకు పూర్వము ఏర్పాటైన ప్రస్తుత పంచాయతీరాజ్ సంస్థల కాలావధి, అధికారపరిధి మరియు స్వరూపముపై ఎట్టి ప్రభావమును కలిగియుండదు.

(2) ఈ చట్టపు నిబంధనలలో ఉన్నదానికి విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికీ, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తుల పునర్వ్యవస్థీకరణ పర్యవసానముగా పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటును ప్రస్తుత పంచాయతీరాజ్ సంస్థల కాలావధి ముగిసిన తరువాత చేయవలెను.".

3. (1) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) అధ్యాదేశము, 2022ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది. రద్దు మరియు మినహాయింపులు. 2022లోని 4వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

2014వ సంవత్సరములో రాష్ట్రము విభజింపబడిన తరువాత 13 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడినందున అర్హులగునట్టి పౌరులకు చేరువగా ఉండేటట్లు అమలయ్యే సంక్షేమ పథకాల ఫలాలను అందించు రాష్ట్రములోని వ్యవస్థలను మెరుగుపరచుటకుగాను కొద్దిపాటి ఇబ్బందితో అనేక పరిపాలక చర్యలను ప్రస్తుత ప్రభుత్వము చేపట్టినది.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి 2000 కుటుంబాలకు మరియు పట్టణ ప్రాంతాలలోని ప్రతి 4000 కుటుంబాలకు గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థను రాష్ట్రములో ఏర్పాటు చేయుట వంటిది మార్గ నిర్దేశిత సంస్కరణలలో ఒకటిగా ఉన్నందున దీనితో పాటుగా ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలలో ప్రతి 50 కుటుంబాలకు మరియు పట్టణ ప్రాంతాలలో ప్రతి 75-100 కుటుంబాలకు వాలంటీరు క్లస్టరును ఏర్పాటు చేసినది.

గ్రామ మరియు వార్డు సచివాలయాల పరిపాలక సంస్కరణ మరియు గ్రామ మరియు వార్డు వాలంటీరు వ్యవస్థ, రాష్ట్రములోని డెలివరీ వ్యవస్థలలో భారీ సానుకూల ప్రభావమును సృష్టించాయి. ఎందుకంటే ఇది చాలా సులభముగా మరియు పారదర్శకతతో అర్హులైన పౌరులను చేరుకొనగలదు. అమలులో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు, అవినీతిని రూపుమాపడంతోపాటు అర్హుడైన పౌరుడు ఎటువంటి అనవసరమైన అవాంతరాలు లేకుండా తనకు రావలసిన దానిని పొందుటకు సానుకూలమైన రూపాభివృద్ధిని కలిగివున్నది.

పరిపాలక సంస్కరణల కొనసాగింపులో భాగంగా జిల్లాలు/రెవెన్యూ డివిజన్లను పునర్వ్యవస్థీకరించాలనే తన ఉద్దేశ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వము అధిసూచించినందుననూ మరియు ఈ సంస్కరణ, మరింత సమర్థవంతమైన రీతిలో పరిపాలక ఫలాలను అందుకోవడానికి రాష్ట్రములోని పౌరునికి సహాయపడుతుందని ఆశించడమైనది.

2021వ సంవత్సరంలో రాష్ట్రములో ఏర్పాటు చేయబడిన పంచాయతీరాజ్ సంస్థలు, అవి ఏర్పాటు అయిన తేదీ నుండి వాటి యొక్క పదవీకాలము ఐదు సంవత్సరముల కాలావధి వరకు ఉన్నది.

వివిధ కేటగిరీల జనాభా కూర్పు మరియు ఆయా పంచాయతీ యూనిట్లలో రిజర్వేషన్ల పర్యవసానం ఆధారంగా పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు జరిగినది మరియు జిల్లాలు/రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై ఆధారపడి పంచాయతీరాజ్ సంస్థలను తక్షణమే పునర్నిర్మించడం సాధ్యం కాకపోవచ్చును.

రాష్ట్రములో జిల్లాలు/రెవెన్యూ డివిజన్లను పునర్వ్యవస్థీకరించిన ఫలితముగా, పునర్నిర్మించబడిన జిల్లాలు/రెవెన్యూ డివిజన్లలో పంచాయతీరాజ్ సంస్థల అధికారితా పరిధిని అధిసూచించవలసిన అవసరం ఉన్నది. ఆ ప్రకారంగా సంబంధిత స్టేక్‌హోల్డర్లందరితో తగిన సమాలోచనలు జరిపిన తరువాత ప్రస్తుత పంచాయతీరాజ్ సంస్థల పదవీకాలం పూర్తి అయ్యేవరకు ప్రస్తుతం ఉన్న ఏర్పాటుకు భంగం కలిగించరాదని యుక్తంగా భావించడమైనది.

తదనుసారముగా, ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము, 1994 (1994లోని 13వ చట్టము)ను తగిన విధంగా సవరించవలెనని నిర్ణయించినది.

శాసనమండలి నిరవధికంగా వాయిదాపడి అప్పుడు సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయాన్ని వెంటనే అమలుచేయాలని నిర్ణయించినందున, ఏప్రిల్ 28, 2022వ తేదీన గవర్నరు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) ఆధ్యాదేశము, 2022 (2022లోని 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు. ఇది ఏప్రిల్ 28, 2022వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురింపబడినది.

సదరు అధ్యాదేశము స్థానములో ప్రవేశపెట్టబడిన బిల్లు పై నిర్ణయాలను అమలుచేయాలని ఉద్దేశిస్తున్నది.

బూడి ముత్యాల నాయుడు,
ఉప ముఖ్యమంత్రి,
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బూడి ముత్యాల నాయుడు,
ఉప ముఖ్యమంత్రి,
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.